రామోజీరావు మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది

చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సతీష్

విశాలాంధ్ర-చింతపల్లి : ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్, పాత్రికేయ దిగ్గజం రామోజీరావు మరణం పాత్రికేయ లోకానికేగాక, రాష్ట్రానికి, దేశానికి కూడా తీరని లోటని చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్) అన్నారు. వయో భారం, అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించిన రామోజీరావుకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జర్నలిజంలో ప్రత్యేక ఒరవడి తో ఈనాడు దినపత్రిక ను నడిపిన ఘనత దివంగత రామోజీరావుకు దక్కుతుందన్నారు. ఆయన ఆధ్వర్యంలో పాత్రికేయులకు అనేక శిక్షణా తరగతులు నిర్వహించబడి, తెలుగు జర్నలిజం ద్వారా ఎంతోమంది ఉత్తమ జర్నలిస్టు గా తయారయ్యారన్నారు. ఆ పెద్దాయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ప్రెస్ క్లబ్ సభ్యులు అందరి తరపున రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విస్మయానికి గురిచేసాయి

వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-చింతపల్లి : సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వైకాపా శ్రేణులనే గాక ప్రతి ఒక్కరిని విస్మయానికి గురి చేశాయని వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల కుల మతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా, అర్హత ఉండి పథకాలు పొందలేని వారిని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గుర్తించి సదరన్ మెగా వైద్యశిబిరం పెట్టి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ధ్రువ పత్రాలు అందజేసి వారందరూ పథకాలకు అర్హత పొందేలా కృషి చేసిన ప్రభుత్వం వైకాపా అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను తీసుకు వచ్చి ఎక్కడా ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శక పరిపాలన అందించిన ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. అటువంటి ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వాదాలు ఉన్నప్పటికీ పరాజయం పాలు కావడం విస్మయానికి గురి చేసిందన్నారు. ప్రజా సంక్షేమమే ఏకైక ఎజెండాగా ఎన్నికలలో పోటీ చేసిన వైకాపాకు, అధికారమే లక్ష్యంగా అజెండాలను పక్కనపెట్టి పార్టీ జెండాలతో కూటమి కట్టి ప్రజలను మభ్యపెట్టి ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రం మొత్తం కూటమి మాయమాటలతో వైకాపా పరాజయం పాలైనప్పటికీ, అల్లూరి జిల్లాలో కూటమి ప్రభంజనం లోనూ వైకాపా అభ్యర్థులు విజయం సాధించారన్నారు. అరకు పార్లమెంట్, అరకు, పాడేరు శాసనసభ స్థానాలలో మూడోసారి వైకాపా అభ్యర్థులు విజయం సాధించి వైకాపా హ్యాట్రిక్ విజయం నమోదు చేశారన్నారు. చేసిన మేలును గుర్తుంచుకునే ప్రజలు గిరిజనులు అన్నారు. ఈసారి కూడా వైకాపా అభ్యర్థులను గెలిపించి మరో ఐదేళు వైకాపా వెంటే మేము అనే సంకేతాన్ని ఇచ్చారన్నారు. అమలు సాధ్యం కానీ ఎన్నో హామీలను గుప్పించిన కూటమి నేతలు అధికారం చేపట్టి వాటిని అమలు చేయవలసిన అవసరం ఉందన్నారు. వైకాపాకు సుమారు 40% ఓట్లు పోలైనప్పటికీ ఓటమి చెందడం ఒకింత బాధ కలిగిస్తున్నప్పటికీ పార్టీ శ్రేణులంతా ధైర్యాన్ని కోల్పోకుండా ప్రజాక్షేత్రంలో ప్రజా పక్షాన నిలిచి అధికార పక్షాన్ని నిలదీయవలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆమెతోపాటు ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి తదితరులు ఉన్నారు.

గిడ్డి ఓటమికి సీనియర్లే కారణం

- నియోజకవర్గంలో కొంతమంది నాయకులపై అసహన వ్యక్తం చేస్తున్న నాయకులు కార్యకర్తలు
- గిడ్డికి ఏ నామినేట్ పదవి దక్కునో అని చర్చ

విశాలాంధ్ర-పాడేరు : పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ద్వారా మొదట్లో బిజెపి కి టికెట్ కేటాయిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరగ ఆ తర్వాత మళ్లీ టీడీపీ నుండి కిల్లు వెంకట రమేష్ నాయుడుకి టికెట్ కేటాయించి మరల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బాధ్యతలు వ్యవహరిస్తూ పార్టీ బలోపేతం చేసినటువంటి గిడ్డి ఈశ్వరికి బీ-ఫామ్ ఇవ్వడం జరిగింది అయితే పాడేరు నియోజకవర్గంలో కొంతమంది సీనియర్లు గిడ్డి ఈశ్వరికి టికెట్ కేటాయించడం పట్ల తనకు సపోర్ట్ చేయకుండా ఎంపీ కమలంపై ఎమ్మెల్యే ఫ్యాన్ గుర్తుపై వేయాలని జోరుగా ప్రచారం చేశారని పాడేరు నియోజకవర్గంలో ఉన్న తెదేపా బిజెపి జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు బహిరంగనే చర్చించుకుంటున్నారు. కొందరి సీనియర్లకు ముడుపులిచ్చిన తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేయించలేదని మాధ్యమాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. కొంతమంది నాయకులు కార్యకర్తలు మాత్రం పోల్ మేనేజ్మెంట్ సరిగా జరగలేదని, మరికొందరు గిడ్డి ఈశ్వరికి టికెట్ కేటాయించడమే తరుహ బీసీ సోదరుల హవా కొనసాగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్టీ నియోజకవర్గంలో బిసి సోదరుల హవా కొనసాగడమేంటని అటు ప్రజల్లోనే కాదు ఇటు తెదేపా బీజేపీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలల్లో మనోవేదనకు గురై గిడ్డి ఈశ్వరి వైపు ఎంత అభిమానం ఆప్యాయత ఉన్నప్పటికీ అవన్నీ పక్కనపెట్టి ఫ్యాన్ గుర్తుపై ఓటర్లు నొక్కారని ఇటు మేధావులు అటు ప్రజలు బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా గిడ్డి ఓటమికి సీనియర్లు ఓవైపు కారణమంటే ఓవైపు బీసీ సోదరులు మరోవైపు పోల్ మేనేజ్మెంట్ సరిగా జరగలేదని నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. రాష్ట్రమంతటా మార్పు వచ్చిన పాడేరు అరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మార్పు రాకపోవడం చాలా విడ్డూరంగా ఉందని పలువురు అంటున్నారు. అయితే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల తెదేపా బిజెపి జనసేన నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ గిడ్డి ఈశ్వరికి ఏ నామినేట్ పదవి దక్కుతుందా అనేదానిపై భారీగాచర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా మరి కొద్ది రోజుల్లో గిడ్డి ఈశ్వరికి ఏ నామినేట్ పదవి అధిష్టానం కట్టబెట్టబోతుందో వేచి చూడాల్సిందే మరి.

నేటి నుండి పాడేరులో మోదమ్మ ఉత్సవాలు

మూడు రోజులపాటు ఘనంగా నిర్వహణ... భారీ ఎత్తున ఏర్పాట్లు

నేడు శతకంపట్టులో కొలువుదీరనున్న మోదకొండమ్మ

విశాలాంధ్ర-పాడేరు : మన్యం వాసుల ఆరాధ్య దేవతమోదకొండమ్మ ఉత్సవాలు ఆదివారం(నేటి నుండి) ప్రారంభం కానున్నాయి. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భావించే మోదకొండమ్మ పండగను మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి భారీగా ఏర్పాట్లు చేశారు. మోదకొండమ్మను దర్శించుకునేందుకు ఏజెన్సీలోని మారుమూల గ్రామాలతోపాటు ఉత్తర కోస్తాలోని అన్ని జిల్లాల నుంచి భక్తులు తరలిరానున్నారు. ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పలురకాలు ఏర్పాటు చేశారు. మోదకొండమ్మను అత్తవారి ఇంటి నుంచి పుట్టింటికి తీసుకువచ్చే కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. స్థానిక ఆలయం (అత్తవారిల్లు)లో కొలువు తీరిన ఉత్సవ విగ్రహాన్ని, అమ్మవారి పాదాలను ఆదివారం ఉదయం భారీ ఊరేగింపుతో తీసుకెళ్లి అమ్మవారి పుట్టిల్లుగా భావించే శతకంపట్టు పందిరిలో కొలువుదీరుస్తారు. ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తారు. భక్తులు భారీ సంఖ్యలో ఘటాలతో ఊరేగింపులో పాల్గొంటారు. తరువాత రెండు రోజులు (సోమ, మంగళవారాలు) అక్కడే ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మూడో రోజున శతకంపట్టులో కొలువుతీరిన అమ్మవారిని, పాదాలను తిరిగి ఆలయానికి చేరుస్తారు. ఈ సందర్భంగా నిర్వహించే అనుపోత్సవం అంత్యంత వైభవంగా జరుగుతుంది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు పట్టణవీధుల్లో ఊరేగింపు జరుగుతుంది. అమ్మవారిని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివస్తారు. అమ్మవారిని, పాదాలను ఆలయానికి చేర్చడంతో ఉత్సవాలు ముగుస్తాయి.

జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్టు చేయూత

77వేలు రూపాయలు విలువగల మోటర్లు అందచేత

విశాలాంధ్ర-వి.ఆర్.పురం... అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని గోదావరి పరివాహక ముంపు గ్రామమైన వడ్డీగూడెం గ్రామస్తులకు గోదావరి నుండి త్రాగునీటినీ సరఫరా చేసేందుకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాలా?న్ ఆధ్వర్యంలో జేకే సిటీ చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు 77 వేల రూపాయలు విలువైన తాగునీటి మోటార్లను గ్రామస్తులకు ఆయన అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు జమాల్ ఖాన్ ఔదార్యాన్ని సేవ గుణాన్ని అభినందించారు ప్రశంసలతో ముంచెత్తారు ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఉన్నంతలోనే ఆదుకోవాలని ఒక సంకల్పంతో ఈ చిన్న సహాయం అందించడం జరిగిందని అన్నారు. గత మూడు రోజుల క్రితం వడ్డిగూడెం గ్రామంలో పర్యటించిన జమాల్ ఖాన్తో గ్రామ ప్రజలుత్రాగునీటి ఇబ్బంది ఉందని త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరగా ఏమి కావాలో చెప్పవలసిందిగా ప్రజలను అడిగారు. గ్రామస్తులు రెండు మోటార్లు కావాలని కోరడం జరిగింది. అడిగినదే తడవుగా జమాల్ ఖాన్ మోటర్లు శనివారం అందజేస్తున్న అని చెప్పి చెప్పిన మాట ప్రకారం మోటర్లను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ జమాల్ ఖాన్ అన్నమాట నిలబెట్టుకున్నారని ఆయన మాటంటే మాట తప్పని మనిషి అని అన్నారు. పేద బలహీన వర్గాలకు ప్రకృతి విపత్తుల బాధితులకు అగ్ని ప్రమాద బాధితులకు వరద బాధిత నిర్వాసితులకు కుల మత తారతమ్యం లేకుండా మానవతా దృక్పథంతో అందరికీ ఒకేలా సహాయ సహకారాలు అందించే గొప్ప గుణం ఉన్న మనిషి జమాల్ ఖాన్ అని అన్నారు. అనంతరం జమాల్ ఖాన్ మాట్లాడుతూ అల్లా కరుణించాడని తనకు సేవ చేసే మహాభాగ్యం కల్పించాడని కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేసే శక్తి సామర్థ్యాలు ప్రసాదించాడని ఉడుత భక్తిగా తన వంతు సాయం చేస్తున్నాననీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సెక్రటరీ ఎండి ఇమ్రాన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, సొసైటీ మాజీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్ ముత్యాల రమేశ్ సర్ఫరాజ్, సూఫీ, మాజీ సర్పంచ్ చింతూరు సోడి శ్రీనివాసరావు, ట్రస్ట్ సభ్యులు ఎస్కే షాజహాన్, ఎస్ కే, రియాజ్, ఇంతియాజ్, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టుకు రంధ్రం... ఆదమరిస్తే ప్రమాదం

సంబంధిత శాఖ ఉన్నత అధికారులు స్పందించాలని కోరుతున్న ప్రజలు

విశాలాంధ్ర-చింతపల్లి : మండల కేంద్రంలోని రామాలయం వీధిలో సకల దేవతల ఆలయ సమీపంలో గడచిన కొన్నేళ్ళ క్రితం కల్వర్టు నిర్మించారు. భారీ వాహనాల రాకపోకల కారణంగా ఆ కల్వర్ట్ మధ్యలో రంధ్రం ఏర్పడి ప్రమాదకరంగా తయారైంది. నిత్యం ఆ మార్గంలో వాహనాలు అధిక లోడుతో తిరుగుతూ ఉండటం వలన ఆ బరువుకు కల్వర్టు కుంగడంతో పాటు కల్వర్టు నడి మధ్యలో రంధ్రం ఏర్పడి వాహనదారులపై దాకా చూపరులకు సైతం భయం గొల్పుతుంది. రాత్రి సమయంలో అటుగా వెళ్లే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రంధ్రాన్ని గమనించక ప్రమాదం భారిన పడే అవకాశాలు లేకపోలేదని ఈ ప్రాంతీయులు ఆందోళన చెందు తున్నారు. దీనిపై సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి కల్వర్టు మధ్యలో ఏర్పడిన రంధ్రాన్ని పూడ్చడం తో పాటు కుంగిన కల్వర్టు కు పూర్తి స్థాయి మరమత్తులు నిర్వహించాలని వాహనదారులు, పాదచారులు, ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

అయోధ్య యాత్రకు వెళ్లి మృతిచెందిన గిరిజనుడికి రూ. 10 లక్షల నష్టపరిహారం అందజేయాలి

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్

విశాలాంధ్ర-అరకులోయ : అయోధ్య యాత్రకు వెళ్లి మృతి చెందిన గిరిజనుడికి గురుదేవ ట్రస్ట్ 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసులకు అయోధ్య తీర్థయాత్రకు కొత్తవలస మంగలపాలెం గురుదేవ ట్రస్టు చైర్మన్ జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 2 తేది ఆదివారం అరకు ప్రాంతం నుండి 12 బస్సులు సుమారు 600 మంది గిరిజనులు పూరి, కాశీ, అయోధ్య రామ మందిరం ఇతర పుణ్యక్షేత్రాల తీర్థయాత్రకు తీసుకెళ్లారన్నారు. మండలంలోని పెదలబుడు పంచాయతీ గరుడగుడ గ్రామానికి చెందిన సిందరి పచ్చు (64) ఈనెల 6న రాత్రి బీహార్ బోర్డర్ హాజీరాబాద్ నేషనల్ హైవేలో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అలహాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి మృతి చెందారని, తీర్థయాత్రకు తీసుకెళ్లిన గురుదేవ ట్రస్ట్ వారు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొని వచ్చి దహన సంస్కార ఖర్చుల నిమిత్తం రూ 10 వెలు మాత్రమే కుటుంబానికి ఇచ్చారని ఆయన చెప్పారు. అయోధ్య తీర్థయాత్రకు తీసుకెళ్లిన గురుదేవ ట్రస్ట్ వారు మృతి చెందిన సిందరి లచ్చు కుటుంబానికి రూ 10 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అనంతరం హై లెవెల్ బ్రిడ్జి పనులను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-పార్వతీపురం/పాచిపెంట : ఎన్నికల కోడ్ ముగియంతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి శనివారం అభివృద్ధి పనులను మొదటి సారిగా తనిఖీ చేశారు. పాచిపెంట మండలంలో కుంటాం - తుమ్మగుడ్డి రహదారిలో నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తనిఖీ చేశారు. మెట్టగుడ్డి మీదుగా రూ. 5.75 కోట్లుతో రహదారి నిర్మాణం జరుగుతుండగా, పనుల నాణ్యత, వివిధ అంశాల్లో జరగాల్సిన పనుల వివరాలను పరిశీలించారు. కొద్దిరోజుల్లో వర్షాలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉంటాయని, పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు రహదారి అందుబాటులోకి రావడం వలన ఇతర ప్రాంతాలతో అన్ని విధాల అనుసంధానం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి పనుల వివరాలను తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడం వలన అరకుతో సహా దాదాపు 20 గ్రామాలకు అనుసంధానం లభిస్తుందని వివరించారు. బ్రిడ్జి నిర్మాణం వలన గ్రామస్తులు అరకుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉంటారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా,డివిజన్, మండల అధికారులు పాల్గొన్నారు.

ఈనాడు అదినేత రామోజీరావు మృతి పట్ల సంతాపం



విశాలాంధ్ర-సీతానగరం : ఈనాడు దినపత్రిక, ఈటీవీ వ్యవస్థాపకులు చెరుకూరి రామోజీరావు మృతిపట్ల మండలంలోని పాత్రికేయులు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మృతి పత్రిక రంగానికి తీరనిలోటని పత్రికా విలేకరులు రమేష్, కృష్ణమూర్తి, కోటేశ్వరరావు, వెంకటరమణ, నారాయణరావు, సతీశ్‌లు తెలిపారు. ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా పత్రికా రంగంలో, వ్యవసాయ రంగంలో, విద్యారంగంలో, రాజకీయరంగంలో, ఆర్థిక రంగంలో, వ్యాపారరంగంలో సినీపరిశ్రమలోఇలాఏరంగాన్ని తీకున్న తనదైన శైలిలో మార్పులను చేసిన ఘనత రామోజీరావుకే దక్కుతుందని టిడిపి నాయకులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణు గోపాలనాయుడు, సాలహరి, దామినేని భాను ప్రసాద్, బుడితి శ్రీను, అరవింద్ తదితరులు తెలిపారు. అన్నదాత పేరిట రైతులకు పూర్తిగా వ్యవసాయంపట్ల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియ తెలియజేయడంలో రామోజీరావు కృషి ఎన్నటికీ మరువలేని దన్నారు. ప్రతీ ఒక్కరు ఈనాడునుచదివేల తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పోటీప్రపంచంలో ఎంతోమంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దంలో ఈనాడు కృషి ఎనలేనిది అన్నారు. ప్రకృతివల్ల వివిధ ప్రాంతాలు పోయిన సమయంలో ఆయన ఆదుకున్న తీరు కూడా అందరికీ తెలిసిందే అన్నారు. ప్రతీ ఒక్కరికి ఈనాడుతో ఉండే అనుబంధం చేసిన ఘనత రామోజీరావుకి దక్కుతుంద న్నారు. ప్రజలను రాజకీయ చైతన్యం చేయడంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఒకవైపు అయితే, మరోవైపు దివంగత ఈనాడు అధినేత రామోజీరావని చెప్పవచ్చన్నారు. ఆయన మృతి చెందాడని తెలిసాక శనివారం వాడవాడల చర్చించుకోవడం గమనార్హం.

జిల్లానేత్ర వైద్య సేవలపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి డా సుకుమార్ బాబు ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న నేత్ర పరీక్షలు, కళ్ళ జోళ్ళు పంపిణీ తదితర అంశాలపై జిల్లా ఆసుపత్రిలో కార్యాలయం లో ఈ రోజు సమీక్ష నిర్వహించారు. గతంలో జరిగిన కంటి వెలుగు, ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో జరిగిన పని తీరును పరిశీలించారు. ఇకపై జరపవలసిన కార్యక్రమం వివరించారు. జిల్లా నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 26000 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 14109 మందికి ఉచితంగా కళ్ళ జోళ్లు అందించినట్లు, 1890 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఇంకా 210 మందికి కళ్ళ జోళ్లు అందించాలని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్య అధికారులు, సహాయకులు అందరూ ప్రజలకు అందుబాటులో వుండి నేత్ర వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించామని చెప్పినా మనమందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాల్లో పనిచేస్తున్న నేత్ర వైద్య అధికారులు, సహాయకులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో నూతిలో దిగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మక్కువ : జూన్ 08 మన్యం జిల్లా మక్కువ మండలంలో సిబిల్లి పెద్దవలస గ్రామంలో వడ్డీ నాగేశ్వరరావు 53 సంవత్సరాలు వయసు భార్య ఇద్దరు పిల్లలు కలరు మద్యానికి బానిసై ఊర్లో పెళ్లి అయింది. బంధువులు పెళ్లికి వెళ్లి డాన్స్ చేసి ఏడో తేదీ ఉదయం ఇంటికి నుండి బయటికి వెళ్లిపోయినట్లు తెలపడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెతికారు. పాత కాముదువలస నుయ్యిలో శవం తేలి ఉంది. లుంగీ, తువ్వాలు కట్టుకుని ఉన్నాడని, కుటుంబ సభ్యులకి విషయం తెలియపరిచారు. ఒడ్డు చంటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మద్యం మత్తుల స్థానాన్ని దిగి చనిపోయినట్లు, దీని ఆధారంగా మక్కువ ఎస్ఐ నరసింహమూర్తి కేసు నమోదు చేశారు.

గ్రోమోర్ కేంద్రాన్ని వ్యవసాయాధికారి అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-సీతానగరం : మండల వ్యవసాయ అధికారి అవినాష్ మండల కేంద్రంలోని మన గ్రోమార్ సెంటర్ ను శనివారం నాడు ఆకస్మిక తనిఖీ గ్రోమోర్ కేంద్రంలో విత్తనాలను పరిశీలించి విత్తన నాణ్యత పరీక్షలు కోసం 400 గ్రాముల విత్తనాలను రీజనల్ పరీక్ష కేంద్రంనకు పంపించినట్లు తెలిపారు. 85శాతం మొలకలు వస్తుందో లేదా తెలుసుకునేందుకు పంపించడం జరిగిందన్నారు. విత్తనాలు ధరలు పట్టికలు పెట్టాలని తెలియచేసారు. విత్తనాలు రికార్డు తప్పనిసరిగా రాయాలని, రైతులకు విత్తనాలు అమ్మినప్పుడు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని కోరారు .లైసెన్స్ లేకుండా ఎవరైనా విత్తనాలు అమ్మినచో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని రైతులు అలాంటి వారి దగ్గర కొనకుండా జాగ్రత్త పడాలని తెలియచేసారు. ఈకార్యక్రమంలో గ్రోమర్ ఏరియా మేనేజర్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

జగనన్న కార్యకర్తగానే శ్రమిస్తాను : మాజీ శాసనసభ్యులు జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జగనన్నకు కార్యకర్తగానే నిరంతరం శ్రమిస్తానని పార్వతిపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. కొద్దినెలల్లోనే ప్రజా మద్దతుతో మళ్ళీ మన పార్టీకి పూర్వ స్థితిని తీసుకు వద్దామని పార్వతీపురం మండలం వైసిపి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శనివారం ఆయన స్వగృహంలో మండల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికొద్ది నెలల్లోనే ప్రజల పక్షాన, వారి సమస్యలపై ప్రజా గొంతుకుగా నిలిచి పార్టీకి మళ్లీ పూర్వ స్థితికి తీసుకు వచ్చేందుకుగాను ప్రతి ఒక్కరం కూడా ధైర్యంగా నిల్చుని ముందుకు సాగాలని ఆయన పిలిపిచ్చారు. మన గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మీ గ్రామాలలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలు అయితేనేమి, సమస్యల పరిష్కారం అయితేనేమి మన శక్తి మేరకు మనం శ్రమించి ముందుకు సాగడం జరుగుతుందన్నారు. అందుకు నేను మీ వెంటే ఉంటానని, నియోజకవర్గాన్ని విడిచి ఇంకేక్కడికి వెళ్లే పరిస్థితి లేదని వారికి ఢంకాపదంగా తెలియజేస్తూ కొద్ది నెలల పాటు మనం వేచి చూసిన అనంతరం ఎక్కడైనా ప్రజా సమస్యలు తారస పడితే వారి పక్షాన మనం నిలిచి, మనతో కలిసి వచ్చిన వారితో ముందుకు సాగితే మళ్లీ మన పార్టీకి పూర్వస్థితికి తీసుకు వచ్చేందుకు ఎంతో సమయం పట్టదని ఆయన తెలిపారు. నేను ఒక సాధారణ కార్యకర్తలా పని చేస్తూ మీ అందరికీ అండదండగా నిలుస్తూ ప్రజల పక్షాన నిలిచి మళ్లీ మన పార్వతీపురం నియోజకవర్గంలో వైసీపీకి పూర్వస్థితికి తీసుకు వచ్చేంతరకు అందరము కలిసి కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, మండల సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో జ్వర నిర్ధారణ పరీక్షలు మెరుగుపర్చాలి : డిఎంఓ

విశాలాంధ్ర- గరుగుబిల్లి : క్షేత్ర స్థాయిలో జ్వర నిర్ధారణ పరీక్షలు మెరుగు పర్చాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి క్షేత్ర స్థాయిలో మరియు ఆరోగ్య కేంద్రంలో జ్వర నిర్ధారణ పరీక్షలు ఏ మేరకు చేపడుతున్నారో నివేదికలు పరిశీలించి,క్షేత్ర స్థాయిలో రక్తపూతల సేకరణ (ఏక్టివ్ సర్వలెన్స్) పెంపొందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పీహెచ్సి కి సీజనల్ జ్వర లక్షణాలతో ఎవరు వచ్చినా వెంటనే మలేరియా,డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు. పిహెచ్సిలో మలేరియా నిర్ధారణకు మైక్రోస్కోప్ పరీక్షా పద్ధతి తప్పని సరి అని అన్నారు. ఆసుపత్రిలో కుక్క కాటు, పాము కాటు చికిత్స కొరకు అవసరమైన ఏఆర్వి, ఏఎస్వి ఇంజక్షన్లు సిద్ధంగా ఉంచాలన్నారు. పిహెచ్సి లో సాధారణ ప్రసవాలు జరగాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు దోమల నియంత్రణ చర్యలు,డ్రైడే కార్యక్రమాలు చేపడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ ఎస్. సంతోష్ కుమార్ , ఏఎంఓ సూర్యనారాయణ,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

నూతన ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలి : ఎస్టియు

విశాలాంధ్ర-సీతంపేట : ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని ఎస్టియు ఏపీ మన్యం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాలక పురుషోత్తం, మజ్జి మురళిబాబు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం అయినా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించాలని సీతంపేట లోని జిల్లా అధ్యక్షుడు నివాసంలో ముఖ్యుల సమావేశం సందర్భంగా రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,పాలక పురుషోత్తం, మజ్జి మురళీబాబు కోరారు. గత ప్రభుత్వం రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులను ఐదు సంవత్సరాల పాటు వేధించినందుకు ఈ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంది. ప్రస్తుతం ఉద్యోగ ఉపాధ్యాయుల అభిమతానికి అనుగుణంగానే కొత్త ప్రభుత్వం ఏర్పడిందని ఈ కొత్త ప్రభుత్వం అయినా ఈ రాష్ట్రంలోని ఉద్యోగుల మనోభావాలకు అనుగుణంగా పనిచేయాలని, తక్షణమే మెగా డిఎస్సీ, ఆదివాసీ ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్సీ, సాధారణ ఎన్నికల్లో అనారోగ్య కారణాలవల్ల గైర్హాజరైన ఉద్యోగులకు వివిధ జిల్లాల కలెక్టర్లు ఇచ్చిన చార్జి మెమోలను వెనక్కి తీసుకోవాలని, 12వ పిఆర్సి అమలులో భాగంగా తక్షణమే మధ్యంతర భృతిని ప్రకటించాలని, పాఠశాల విద్యలో 117 జీవో రద్దు చేయాలని, ఇంగ్లీష్ మీడియంతోపాటు తెలుగు మాధ్యమాన్ని కూడా ప్రభుత్వ పాఠశాలలో కొనసాగించాలని సమస్యల పరిష్కారం కొరకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో బాధ్యతలు తీసుకున్న వెంటనే చర్చలు జరపాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాలక పురుషోత్తం మరియు మజ్జి మరళిబాబు గారు ఆంధ్రప్రదేశ్లో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎ కేశవరావు జిల్లా కార్యవర్గ సభ్యులు బి ఆనందరావు కె ధర్మారావు కె పావని ఎన్ పద్మ,మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాలక రాజారావు, కుండంగి ప్రమోద్ కుమార్, జిల్లా కౌన్సిలర్లు యం బాబురావు, బి జగన్నాయకులు, పి నాగేశ్వరరావు, ఎ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దూళికుప్ప, కొనగూడ, ఉరిడి గ్రామలలో మలేరియా స్ప్రేయింగ్

విశాలాంధ్ర-కురుపాం : మలేరియా నివారణలో భాగంగా శనివారం నాడు కురుపాం మండలం లో గల మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి దుళికుప్ప, కోనగూడ, ఉరిడి గ్రామాలలో పార్వతీపురం మన్యం జిల్లా మలేరియా అధికారి టి . జగన్మోహన్రావు ఆదేశాల మేరకు ముందస్తుగా మలేరియా స్ప్రేయింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మొండెంఖల్ వైద్య సిబ్బంది మాట్లాడుతూ గ్రామంలో మలేరియా సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు లో భాగంగా ఏ.ఎల్.ఓ కార్యక్రమం మరియు ఐ. ఆర్.ఎస్ స్ప్రేయింగ్ విధిగా చేయించుకోవాలి అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి మరియు విధిగా దోమతెరలు వాడాలి, డ్రైడే ఫ్రైడే పాటించాలని అని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వి.సత్యరాజ్ , ఏ. నాగేశ్వరరావు మరియు జె. తిరుపతిరావు, కేశవ, ఎం. ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గంలో పదనిసలు... చైర్‌పర్సన్ మార్పునకు పావులు కదుపుతున్న టిడిపి

వైకాపా కౌన్సిల్ సభ్యులకు గేలం వేసే పనిలో అధికార పార్టీ నాయకులు అవిశ్వాస తీర్మాన జీవో సడలింపునకు ప్రయత్నాలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : దీపం ఉండగానే ఇల్లు సర్దుకోవాలనే పెద్దలు చెప్పిన సామెతను ప్రస్తుత అధికార పార్టీ నాయకులు తూచా తప్పకుండా పాటిస్తున్న పరిస్థితి పార్వతిపురం మున్సిపాలిటీలో నెలకొంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులు అధికశాతం విజయం సాధించడం తో రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటుచేయడం జరుగుతున్న నేపథ్యంలో పాలక వర్గాలలో మార్పు చేసేందుకు ఆపార్టీ నాయకులు పావులు కదిపేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే తరుణంలో పార్వతీపురం పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌ను మార్చేందుకు కూటమి నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారన్న వార్త పట్టణంలో జోరుగా వినిపిస్తోంది. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆయన రాజకీయ చరిష్మాతో 30 వార్డులకు గాను ఐదు వార్డులను ఏకగ్రీవంగాను,17 వార్డులను అత్యధిక మెజార్టీతో కైవసం చేసుకున్నారు.అలాగే ఒకటి, ఆరు, ఇరవై వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు 5,8,14,17,21 వార్డులలో తెలుగుదేశం అభ్యర్థులు గెలుపొందారు. అయితే ఒకటి, ఆరు, ఇరవై వార్డు కౌన్సిల్ సభ్యులు ఇప్పటికే కూటమి పార్టీలో చేరిపోవడంతో కూటమి అభ్యర్థుల సంఖ్య పాలకవర్గంలో ఎనిమిదికి చేరింది. వైసీపీ పార్టీ పరాజయం పాలవడంతో ఆ పార్టీలో

కొంతమంది పాలకవర్గ సభ్యులను కూటమి పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయన్న గుసగుసలు పాలకవర్గంలో గట్టిగా వినిపిస్తున్నాయి. అయితే చైర్ పర్సన్ పై అవిశ్వాసం పెట్టేందుకు అధికార పార్టీకి సుమారు ఎనిమిది మంది సభ్యులు అవసరం ఉండటంతో వైకాపా కౌన్సిల్ సభ్యులకు గేలం వేసే పనిలో అధికార పార్టీ నాయకులు నిమగ్నమయ్యారన్న విషయం బయటికి పొక్కడంతో ఈ అవకాశం మా వరకు వస్తుందా! రాదా! అన్న విషయం కూడా వైకాపా కౌన్సిలర్లలో కొందరకు మింగుడు పడటం లేదనే విషయాన్ని బహిరంగంగా చర్చించుకోవడం విశేషం. ఇక అసల విషయానికి వస్తే మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భార్య వైకాపా పార్టీ నుంచి గెలిచి ప్రస్తుతం పురపాలక సంఘంలో కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. అయితే ఈమె కౌన్సిల్ సమావే శాలకు కూడా హాజరు కావడం అంతంత మాత్రమే. ఆమెను చైర్‌పర్సన్‌గా చేసేందుకు అధిష్టానంతో ఆమె భర్త ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారన్న విషయం పట్టణంలో వినిపిస్తోంది. వాస్తవానికి ఒక పాలకవర్గ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టాలంటే పాలకవర్గం ప్రారంభమై సుమారు నాలుగు సంవత్సరాల రెండు నెలలు గడిచిన అనంతరమే అవిశ్వాసం పెట్టాలని జీవో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ప్రస్తుత పాలకవర్గం ఏర్పడి మూడు సంవత్సరాల మూడు నెలలు కావస్తుంది. నేడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ప్రస్తుత పాలకవర్గాన్ని గద్దెదించి ఆపార్టీ వ్యక్తికి చైర్‌పర్సన్ కుర్చీ ఎక్కించేందుకు అవిశ్వాస తీర్మాన జీవోలో సడలింపులు చేపట్టి మూడున్నర సంవత్సరాల కాల వ్యవధిలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే విధంగా కొత్త జీవోను తీసుకువచ్చేందుకు రాష్ట్ర అధినాయకుల దృష్టిలో ఈ విషయాన్ని పెట్టేందుకు అధికార పార్టీ నాయకులు సిద్ధమయ్యారని, ఇదే జరిగితే మూడు నెలల కాల వ్యవధిలోనే పాలకవర్గాన్ని మార్చటం తథ్యమని అధికార పార్టీ నాయకులే బహిరంగంగా చెప్పడం చూస్తే చైర్ పర్సన్ పై అవిశ్వాసం పెట్టి ఆ కుర్చీ ని కైవసం చేసుకునేందుకు అధికార పార్టీ నాయకులు ఏ మేర సన్నాహాలు సాగిస్తున్నారో అన్న విషయం సామాన్య వ్యక్తికి కూడా ఇట్టే అర్థమవుతుంది. అయితే ఈ చైర్ పర్సన్ ను మార్చేందుకు జరుగుతున్న రాజకీయ ఆటలో వైకాపా కౌన్సిలర్లు వారికి రాజకీయ విలువలు తెచ్చి పెట్టిన మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు రాజకీయ చరిష్మాకు విలువ ఇస్తారా? పైసాలకు కక్కుర్తి పడి అధికార పార్టీ గేలానికి తలొగ్గుతారా? వేచి చూడాల్సిందే.

పదవి, పవర్ రెండూ మన దగ్గరే...

ఇది ప్రజా విజయం... సహకరించిన వారందరికి కృతజ్ఞతలు..
ఉద్యోగుల సహకారం మరువలేనిది.... ఎమ్మెల్యే సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు రూరల్ : సాలూరు అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికలలో తనను గెలిపించడానికి కృషి చేసిన తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలకు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వారికి, నియోజకవర్గ ప్రజలకు నూతనంగా ఎన్నికయిన ఎమ్మెల్యే గుమ్మిడి సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియడంతో ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్దఎత్తున శనివారం ఉద్యోగులు, ఉపాధ్యాయులు,

అంగన్‌వాడీలు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారంతా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారందరినీ ఉద్దేశించి ఆమె మాట్లాడారు. కూటమి విజయం ప్రజా విజయమన్నారు.జగన్ అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలంతా ఏకమై వైసీపీని తరిమికొట్టారన్నారు. సాలూరు నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగరవేయాలన్న సాలూరు ప్రజల బలమైన ఆకాంక్ష రెండు దశాబ్దాల తరువాత నెరవేరిందన్నారు.తమ ఆడపడుచుగా భావించి నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించుకున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా జనరంజక పాలన అందిస్తానన్నారు. సైకో జగన్ పాలన పట్ల విసుగుచెంది చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో ప్రజలు ఈ దఫా ఎన్నికలలో ఓటువేసి గెలిపించారన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల సహకారం మరువలేనిదన్నారు. వారంతా సైకో పాలనపట్ల విసుగుచెంది చంద్రబాబు విజయాన్ని కాంక్షించారన్నారు. గెలిపించిన ప్రజల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. గతఎన్నికలలో 151 సీట్లతో గెలుపొందిన వైకాపా ప్రతిపక్షాలను,సామాన్య ప్రజలను, హింసించి అరాచకపాలన సాగించిందన్నారు. ఈ దఫా ఎన్నికలలో మధ్యలో ఉన్న 5 ను ప్రజలు తొలగించారన్నారు. వైకాపా అపజయాన్ని పంచభూతాలు కాంక్షించా యనడానికి ఇది నిదర్శనం అన్నారు. అన్నివర్గాల వారిని హింసించి హింసాత్మక పరిపాలన సాగించిన వైకాపాకు కేవలం 11 సీట్లు మాత్రమే లభించాయన్నారు.11 మంది సభ్యులు కూడా వైకాపాలో ఎందుకు గెలిచామనే పరిస్థితి దాపురించింద న్నారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో అసభ్య పదజాలంతో ఆడవారిని అవమానించిన వైకాపా ఎమ్మెల్యేలకు నేడు అడ్రస్ లేకుండా పోయిందన్నారు.సాలూరు నియోజకవర్గానికి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న గత ఎమ్మెల్యే మాదిరి కాకుండా నియోజకవర్గాన్ని చంద్రబాబునాయుడు సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.గత ఎమ్మెల్యేకు పదవి కేవలం అలంకార ప్రాయమేనన్నారు. పదవి ఇక్కడ ఉన్న పవర్ వేరొకచోట ఉండేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం తాను ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పదవి,పవర్ రెండూ సాలూరు ప్రజలందరి చేతుల్లో ఉండేలా పరిపాలన సాగిస్తానన్నారు. ప్రజలకు విశేష సేవలందించేందుకు తనకు శక్తి సామర్థాలను ప్రసాదించాలని ముత్యాలమ్మ, శ్యామలాంబ అమ్మవార్లను వేడుకుంటున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సాలూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది.చిట్టి, మక్కువ మండల పార్టీ అధ్యక్షుడు గుళ్ల వేణు, సీనియర్ నాయకులు పప్పల మోహన్, దబ్బి కృష్ణ, తార్లాడ.లక్ష్మోజీ, బందాపు సతీష్ తదితరులు ఉన్నారు.

వరదల్లో మెరుగైన వైద్యసేవలందించాలి

విశాలాంధ్ర-కూనవరం : ఈ ఏడాది వర్షాకాలం సీజన్ గోదావరి వరదల సమయంలో కూనవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , చింతూరు ఏరియా ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీ.సీ.హెచ్.ఎస్) డా. కృష్ణారావు తెలిపారు.శనివారం కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరద సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేందుకు అత్యవసర మందులు ఏర్పాటు చేసుకోవాలని అలాగే ఈ సమయంలో అదనంగా వైద్యాధికారులలతో పాటు పూర్తిస్థాయిలో సిబ్బంది ఉండేల చర్యలు తీసుకుంటామని తెలిపారు రోగులకు కావలసిన వసతులు ముందుగానే ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబుకు సూచించారు. గోదావరి వరదల సమయంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని కనుక జనరేటర్ పూర్తిస్థాయిలో వినియోగంలో ఉండే విధంగా చూడాలన్నారు. జనరేటర్ కు కావలసిన డీజిల్ సిద్దంగా ఉంచుకోవాలని

తెలిపారు. సీ. హెచ్. సీలో ఉన్న బ్లడ్ బ్యాంకు లో బ్లడ్ స్టోరేజ్ ఉండే విధంగా చూడాలన్నారు. వరదల సమయంలో ఆసుపత్రి సిబ్బంది అం దు బా టు లో ఉండాలని ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు మంజూరు చేయరాదని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను, బ్లడ్ బ్యాంక్ గదిని, జనరేటర్‌ను డీ.సీ.హెచ్.ఎస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు, గైనకాలజిస్టు డా. పి.శ్వేత, చర్మ వ్యాధుల వైద్య నిపుణులు డా. టీ.వీ శేషిరెడ్డి, డా. బి.వివేక్ నాయక్, డా.సుభాష్, హెడ్ నర్స్ బి.బొజ్జి, డీసీహెచ్ ఎస్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ , జె. శ్రీనివాస్ రెడ్డి, ఫార్మసీ ఆఫీసర్ టి. జోగారావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో వర్మపై దాడిని ఖండించిన ఎటపాక జనసేనా అధ్యక్షులు

విశాలాంధ్ర-ఎటపాక : శుక్రవారం రాత్రి పిఠాపురం లో వర్మపై జరిగిన దాడి దారుణం ఇటువంటి దాడు లను జనసేన ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ తీవ్రంగా ఖండించారు. పిఠాపురంలో పవన్

కళ్యాణ్ గెలుపుకు కృషి చేసినటువంటి వర్మ గారి పై దాడి అమానుషం వివరాల్లోకి వెళితే అక్కడ జనసేన పార్టీకి సంబం ధించిన నాయకులు వర్మ పై దాడి చేశారని చెబుతున్నారు. కానీ వారు ఇటీవల తెలుగుదేశం నుంచి జనసేన పార్టీలో చేరడం జరిగిందని తెలిసింది పాత గొడవల కారణం చేతనే దాడి జరిగినట్టు తెలుస్తోంది వారిపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. పవన్ కళ్యాణ్ కూడా అటువంటి వారిని క్షమించరు వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

శ్రీలక్ష్మినరసింహస్వామివారిని దర్శించుకున్న భక్తులు

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయం, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంకు భక్తజనం పెద్దఎత్తున విచ్చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయఅర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, ఆమంచి శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. తొమ్మిది వారాలపాటు ముడుపుల పూజలు పూర్తయ్యాక ప్రతీశనివారంనాడు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని,వారి ముడుపులను తీసుకొని వారికి నచ్చినఆలయాలకు వెళ్లి ముడుపులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. వారి ఇలవేల్పు ఆలయాల్లో ముడుపులు వేయడంతో తొమ్మిది వారాల ముడుపుల పూజలు ముగిసినట్లేనని భక్తులు తెలియజేస్తున్నారు.

జలవిహారిని సబ్ కలెక్టర్ సందర్శన

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండల కేంద్రంలో గల పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారిలో పాడేరు జిల్లా కేంద్రం సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి శనివారం సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి జలవిహారిలో సందర్శించి సరదగా గడిపారు. చాపరాయి అందాలతోపాటు ప్రకృతి సహజ సిద్ధ పచ్చని అందాలు, జలవిహారిలో ఏర్పాటు చేసిన వివిధ రకాల అభివృద్ధి పనులను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. గిరిజన మహిళలు ప్రదర్శిస్తున్న థింసా నృత్యాన్ని తిలకించిన ఆమె గిరి మహిళలకు అభినందించారు.

మత్యరాస విశ్వేశ్వరరాజుకు శుభాకాంక్షల వెల్లువ

పాడేరు నియోజకవర్గ శాసన సభ్యునిగా ఎన్నికైన విశ్వేశ్వర రాజు

విశాలాంధ్ర-చింతపల్లి : సార్వత్రిక ఎన్నికలలో పాడేరు నియోజకవర్గ శాసనసభ స్థానం నుంచి నూతన శాసన సభ్యునిగా వైకాపా నుంచి ఎన్నికైన మత్యరాస విశ్వేశ్వర రాజు కు శుభాకాంక్షలు వెల్లువెత్తు తున్నాయి. బెన్నవరం, లోతుగెడ్డ పంచాయతీ లకు

చెందిన పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు శనివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పాడేరు శాసన సభ్యునిగా నూతనంగా ఎన్నికైన విశ్వేశ్వర రాజు ను కలిసిన వారిలో బెన్న వరం, లోతు గెడ్డ సచివాలయం కన్వీనర్లు బచ్చల బొజ్జన్న దొర, శ్రీరాములు, పాత్రికేయుడు ప్రసాద్, జోసెఫ్, అధిక సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

కూటమి గెలుపునకు మొక్కులు చెల్లించుకున్న బీరక

విశాలాంధ్ర.-వి.ఆర్.పురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టాలని, రంపచోడవరం నియోజకవర్గ ఎంఎల్ఏగా శిరీష దేవి గెలవాలని మొక్కుకున్న రంపచోడవరం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు సీనియర్ నాయకులు బీరక సూర్యప్రకాశ్‌రావు శనివారం ద్వారక తిరుమల వేంకటేశ్వర స్వామినీ దర్శించుకునిపూజలు నిర్వహించారు. అనంతరం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో కుటుంబ సమేతంగా కూటమి విజయం సాధించడం నియోజక వర్గ టీడీపీ ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీమతి మిరియాల శిరీష దేవి అఖండ విజయం సాధించిన నేపథ్యంలో ఆయన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి టిడిపి టిడిపి జనసేన కూటమి నాయకత్వానికి కార్యకర్తలకు రాష్ట్ర ప్రజానీకానికి నియోజకవర్గ ప్రజానీకానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

గోదావరి వరదల సమయంలో ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి: డా. కృష్ణారావు

విశాలాంధ్ర -చింతూరు... వర్షాకాలం గోదావరి వరదల సమయంలో చింతూరు ఏరియా ఆసుపత్రిలో ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందు రాకుండా మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా విద్యాధికారులు వైద్య సిబ్బంది పని చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. కృష్ణా రావు అన్నారు. శనివారం నాడు ఆయన చింతూరు ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద సమయంలో అత్యవసర మందులు ముందుగా జిల్లా డ్రగ్ స్టోర్ నుండి తెప్పించుకోవాలన్నారు. అలాగే అన్ని సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఆసుపత్రి పరిసరాలు కూడా శుభ్రం గా ఉంచాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమయంలోనైనా వైద్యులు వైద్య సిబ్బంది ఉండి వైద్య సేవలు అందించాలని సూపరింటెండెంట్ డా. ఎంవీ కోటిరెడ్డి కి సూచించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో ని క్యాజువాలి టీ , ప్రసూతి వార్డు, పీ.ఎన్.సీ వార్డు, ఎస్ఎన్ సీయు యూనిట్ , డయాలసిస్ సెంటర్ పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో ని అన్ని రకాల రికార్డులను కూడా ఆయన పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎంవీ కోటిరెడ్డి , గైనకాలజిస్టులు డా. వై వీ రమణారావు, డా.శశికళ, జనరల్ మెడిసిన్ డా. ఎం సాయికిశోర్, ఆర్థోపెడిక్ డా. కౌషిక్, ఇ.ఎన్ .టి వైద్యులు, డా.జ్యోతి ప్రియ భవానీ వైద్యాధికారులు డా.భరద్వాజ్, డా. స్పందన హెడ్ నర్స్ కుమారి, డీ.సీ.హెచ్.ఎస్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ , బ్లడ్ బ్యాంక్ ఎల్.టీ. రామశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా బి.టి రహదారి మరమ్మతులు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నుండి మండ వరకు ప్రధాన బిటి రహదారి వరకు బీటీ రహదారి మరమత్తు పనులు శరవేగంగా జరుగుతున్నాయి ఈ బీటీ రహదారి పనులను ఆర్ అండ్ బి జేఈ ఎ. సుశీల పర్యవేక్షిస్తున్నారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

సి ఎం ఓ నిధులు 3 కోట్ల 80 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని ఎన్నికలు సందర్భంగా కొద్దిరోజుల నిలిపి వేయడం జరిగిందని ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఇంతవరకు గుంతలమైన రహదారి ప్రయాణానికి ఇబ్బందులు పడేవారమని మరమ్మత్త పనులు జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు గ్రూపుల అధినేత రామోజీరావు మృతి తీరనిలోటు

విశాలాంధ్ర-పార్వతీపురం : ఈనాడు దినపత్రిక, ఈటీవీ వ్యవస్థాపకులు చెరుకూరి రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటుని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులన్నారు. రామోజీరావు మృతి పట్ల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపంను వ్యక్తం చేసి రెండు నిమిషాల పాటు మౌనంనుపాటించారు.ఆయన మృతి పత పత్రికా రంగంలో, వ్యవసాయ రంగంలో, విద్యారంగంలో, రాజకీయరంగంలో, ఆర్థిక రంగంలో, వ్యాపారరంగంలో సినీపరిశ్రమలోఇలాఏరంగాన్ని తీకున్న తనదైన శైలిలో మార్పులను చేసిన ఘనత రామోజీరావుకే దక్కుతుందని తెలిపారు. అన్నదాత పేరిట రైతులకు పూర్తిగా వ్యవసాయంపట్ల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియ తెలియజేయడంలో రామోజీరావు కృషి ఎన్నటికీ మరువలేని దన్నారు. ప్రతీ ఒక్కరు ఈనాడునుచదివేల తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పోటీప్రపంచంలో ఎంతోమంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దంలోను, ఎంతోమందిని ఈనాడు జర్నలిజం స్కూలుద్వారా పత్రికా ప్రపంచానికి పరిచయం చేసినఘనత ఈనాడుకే దక్కుతుందన్నారు. ప్రకృతివల్ల వివిధ ప్రాంతాలు పోయిన సమయంలో ఆయన ఆదుకున్న తీరు కూడా అందరికీ తెలిసిందే అన్నారు. ప్రతీ ఒక్కరికి ఈనాడుతో ఉండే అనుబంధం చేసిన ఘనత రామోజీరావుకి దక్కుతుంద న్నారు. ప్రజలను రాజకీయ చైతన్యం చేయడంలో కూడా ఈనాడు అధినేత రామోజీరావని చెప్పవచ్చన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గంగి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ.కిషోర్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సుధాకర్, పార్వతిపురం ఈనాడు ఇన్చార్జి జి రామకృష్ణ (శాంతి), పత్రిక విలేకరులు గోపాల్, ఆర్ వి ఎస్ కుమార్, ఎం.రమేష్ ఆర్ ఎస్ ఎన్ మూర్తి, భగవాన్ దాస్,కోమటి శ్రీను, రవి, శివ,రాము, టీవీ5శేఖర్, ఎన్టీవీ శేఖర్,నవీన్,సత్యనారాయణపాణిగ్రహి, శాస్త్రి,భవాని, రెడ్డి శ్రీను, ఆర్ ఎస్ ఎన్ మూర్తి,దివాని, వేణు,రాము,దుర్గా, పోలినాయుడు, శంకరరావు, తెంటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట : పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ సంతాపం తెలిపారు.ఈనాడు అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత రామోజీరావు మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. ఈనాడుతెలుగు జర్నలిజానికి విశ్వసనీయత,తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుంది.తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.రామోజీరావు కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అన్నారు.

గుమ్మలక్ష్మీపురం: రామోజీరావు మృతిపట్ల సంతాపం.. అక్షర యోదినికి అశ్రునివాళి.. అక్షర యోధుడు, పత్రిక రంగానికి నాంది పలికి దేశంలో ఎంతో మంది జర్నలిస్ట్ లను తయారుచేసి ప్రజల పక్షాన పోరాడే సైనికులుగా గుర్తింపు తెచ్చి, భారత దేశ మీడియా రంగంలో అగ్రగణ్యులు, ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు మృతి పట్ల గుమ్మలక్ష్మీపురం మండలం ఏజెన్సీ ప్రెస్ క్లబ్

ఆధ్వర్యంలో నివాళి అర్పించడం జరిగింది. అక్షర యోదినికి అశ్రునివాళి అర్పిస్తూ, రామోజీరావు మృతికి చింతూస్తూ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మీడియా రంగాన్ని సరికొత్త ధోరణుల్లో ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిన రామోజీరావు మరణం దేశం లోని మీడియా రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

దేవీపట్నం : ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు మరణం పట్ల రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు జె. యస్. నగేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రామోజీరావు పలు రంగాల్లో వ్యాపారవేత్తగా, మీడియా సంస్థల వ్యవస్థాపకుడిగా ముఖ్యంగా తెలుగు





భాషను బ్రతికించడం కోసం ఆయన చేసిన కృషి మరువ లేనిదని, సమాజానికి ఆయన అందించిన సేవలు ఎన లేనివని నగేష్ అన్నారు. తెలుగు సమాజానికి రామోజీరావు మృతి తీరని లోటని, ప్రజా పక్షపాతిగా, జనహితమే తనఅభిమతంగా,అక్షరమే ఆయుధంగా జీవితాంతం నిబద్ధతతో పనిచేసిన రామోజీరావు నేటి తరానికి మార్గదర్శి అని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని నగేష్ వ్యక్తం చేశారు.

రాజవొమ్మంగి... ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు మరణం పట్ల రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి ఆమె భర్త నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు విజయ భాస్కర్ సంతాపం వ్యక్తం చేశారు, రామోజీరావు పలు రంగాల్లో వ్యాపారవేత్తగా, మీడియా సంస్థల వ్యవస్థాపకుడిగా అందించిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. తెలుగు సమాజానికి రామోజీరావు మృతి తీరనిలోటని, ప్రజా పక్షపాతిగా, జనహితమే తన అభిమతంగా జీవితాంతం నిబద్ధతతో పనిచేసిన రామోజీ నేటి తరానికి మార్గదర్శి అని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నామని అన్నారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

పార్వతీపురం : ఈనాడు, ఈటీవీ అధినేత రామోజీరావు మృతి తీరనిలోటని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తెలిపారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో 'ఈనాడు' సంస్థల అధినేత స్వర్గీయ రామోజీరావు మృతికి సంతాపం తెలిపారు. ఆయన సేవలను కొనియాడారు.



అనంతగిరి : రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి బాధాకరం, రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం: మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్‌కుమార్ రామోజీ గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి స్వయంకృషితో కష్టపడి అంచలంచెలుగా ఎదిగిన వ్యక్తి రామోజీరావు. ఈనాడు దినపత్రిక స్థాపించి తెలుగు పత్రికా ప్రపంచంలో నవ శకానికి నాంది పలికారు. ఈనాడు మీడియా సంస్థ ద్వారా నిజాలను నిర్భయంగా ప్రసారం చేసి సమాజాన్ని చైతన్యం చేశారు. ఈనాడు ముందడుగు ద్వారా సామాన్యులకు చేరువగా సమాచార హక్కు చట్టం, సుజలాం, సుఫలాం అంటూ పరిశుభ్రత కోసం ఊరూవాడా చైతన్యం వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగుజాతికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు మరియు ఈనాడు సంస్థల సిబ్బందికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

ఎటపాక : శుక్రవారం తోటపల్లిలో టీడీపి, జనసేన ఆధ్వర్యంలో రామోజీరావు మృతి పట్ల ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వల్లభనేని చందు మాట్లాడుతూ రామోజీరావు తన స్వయంకృషితో మీడియా రంగంలో దేశంలో రారాజుగా వెలుగుందుతూ ఇటు సినిమా రంగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామోజీ ఫిలిం సిటీ నెలకొల్పడంలో గాని తెలుగు

ప్రజల నమ్మకానికి చిరునామా మార్గదర్శి చిట్ ఫండ్స్ కానీ ఇటు రైతుల ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించడంలో అన్నదాత కార్యక్రమం రూపకల్పనలో కానీ తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని చిరునామా రామోజీ రావు అన్నారు. నేడు కూడా పార్టీలకతీతంగా ఈటీవీ 9 గంటల వార్తలు కోసం టీవీల ముందు పడిగాపులు కాయడం ఒక రామోజీ రావు కే సొంతం. మీడియా రంగంలో ఆయన పాత్ర ఎప్పటికీ మర్చిపోలేనిది.వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా నాయకులు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ ,తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి ,మాజీ మండల కార్యదర్శి పూరేటి వెంకటేశ్వరరావు ,రావి విజయ్ నల్లజాల వెంకన్న ,నల్లజాల ప్రసాద్ నల్లజాల శ్రీనివాస్ సీనియర్ నాయకులు వల్లభనేని వీరభద్రరావు గొల్ల కృష్ణ ,నల్లజాల కోటి తదితరులు పాల్గొన్నారు.

పాడేరు... రామోజీ గ్రూపులు అధినేత రామోజీ రావు మృతికి పాడేరు తెదేపా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.పాడేరు నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి నివాస గృహం తెదేపా కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు దప్పాడి వెంకటరమణ(బుజ్జి) మాట్లాడుతూ.. పత్రిక రంగం ద్వారా ప్రజలకు సామాజిక న్యాయం చేసేందుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. రామోజీ రావు మృతి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధ జ్యోతికిరణ్,శ్రీను,కోటి,పద్మ, కోటి,సుమన్,తదితరులు పాల్గొన్నారు.